

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## చామంతి పూలతో ప్రత్యేక పూజలు



**కోవూరు, మే10 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలోమహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ఈ పూజా విశిష్టతను పాల్గొన్న మహిళా భక్తులకు వివరించారు. ఇటువంటి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే అనుకున్న కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతాయని సూచించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. రుత్విక్కులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఆలయ
## నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త :** ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మంత్రులకు ఆలయ మర్యాదలతో అపూర్వ స్వాగతం పలికిన వేద పండితులు, దేవాదాయ శాఖ అధికారులు మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల వెంకట్ రెడ్డి, 11 మంది పాలకమండలి సభ్యులు

**మంత్రి ఆనం మాట్లాడుతూ** నెల్లూరు రంగనాథ స్వామి దేవస్థానం అత్యంత పురాతనమైన,పవిత్రమైన ఆలయం ఈ ఆలయ బాధ్యతలు చేపట్టిన చైర్మన్, సభ్యులు పదవిని బాధ్యతగా భావించాలి పాలక మండలి సభ్యులు భక్తుల సేవే పరమావధిగా పనిచేయాలి గత ప్రభుత్వంలో గాడి తప్పిన దేవాదాయ శాఖను ప్రక్షాళన చేసి రాష్ట్రంలో తిరిగి ఆధ్యాత్మిక శోభ తీసుకు రావాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నాం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 706 ఆలయాల జీర్ణోద్ధరణ, పునర్నిర్మాణాలకు రూ.832 కోట్లకు పైగా మంజూరు చేసాంరాష్ట్రవ్యాప్తంగా ధూప, దీప, నైవేద్య పథకం కింద 6,170 ఆలయాలకు సంవత్సరానికి రూ.74.04 కోట్లు ఖర్చు చేస్తున్నాం శ్రీవాణి పథకం ద్వారా 5,000 భజన మందిరాల నిర్మాణానికి రూ.750 కోట్లు కేటాయించగా, ఇప్పటికే 679 భజన మందిరాలకు రూ.113.25 కోట్లు మంజూరు చేసాం 2027 గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ, రూ.51.79 కోట్లతో 43 పనులు చేపడుతున్నాంనెల్లూరు జిల్లాలో దీప, ధూప, నైవేద్యం (DDNS) పథకం కింద జిల్లాలో 484 దేవాలయాలకు ఒక్కో దేవాలయానికి రూ.10 వేల చొప్పున ప్రతి నెల చెల్లిస్తున్నాం కామన్ గుడ్ ఫండ్ (CGF) ద్వారా 2024 నుంచి జిల్లాలో 81 దేవాలయాల అభివృద్ధి పనులకు సుమారు రూ.141 కోట్ల అంచనాలతో మంజూరు చేసాం శ్రీ వాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో 52 భజన మందిరాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయగా, ఇందుకు భారీ స్థాయిలో నిధులు కేటాయించాం నెల్లూరు సిటీ నియోజకవర్గంలో కామన్ గుడ్ ఫండ్ (CGF) కింద 5 దేవాలయాల అభివృద్ధికి రూ.24.12 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మూలపేట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.16.70 కోట్లు, నవాబుపేట శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయానికి రూ.5.50 కోట్లు కేటాయించాం నెల్లూరు నగరంలోని 5 ఆలయాలకు ట్రస్ట్ బోర్డులు ఏర్పాటు చేసి పాలనను బలోపేతం చేసి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం.

**మంత్రి నారాయణ మాట్లాడుతూ** సిటీ లోని ఐదు ఆలయాల అభివృద్ధికి 25 కోట్లు కేటాయించిన మంత్రి ఆనంకు కృతజ్ఞతలు గతప్రభుత్వం దేవాలయ వ్యవస్థను సర్వనాశనం చేసింది దూప దీప నైవేద్యాలకు 10 వేలు ఆలయానికి కేటాయించిన ఘనత సీఎం చంద్రబాబుది గోదావరి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము ఉత్తర శ్రీరంగంగా విరాజిల్లుతున్నశ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థాన కీర్తిని మరింత ఇనుమడింపజేయడమే మా లక్ష్యం. పదవిని బాధ్యతగా భావించి సభ్యులు పనిచేస్తారని భావిస్తున్నా. భగవంతుడి సేవలో తరించి ఆలయ ప్రతిష్టను మరింత పెంచుతారని ఆకాంక్షిస్తున్నా.!! సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని సూచిస్తున్నా. భక్తుల ఆకలి తీర్చేందుకు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం పక్కాగా నిర్వహిస్తాం. భక్తుల సౌకర్యార్థం ఒక శాశ్వత అన్నదాన భవనాన్ని నిర్మించబోతున్నాం. కళ్యాణ మండపానికి వచ్చే వారి కోసం ప్రత్యేకంగా డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఆలయ వైభవానికి ప్రతీకగా నిలిచే పడమర రాజగోపురాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా పునఃనిర్మిస్తాం. అద్భుతమైన అద్దాల మండపాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి భక్తులకు అందుబాటులోకి తెస్తాం. భక్తుల రద్దీకి తగ్గట్టుగా మహాప్రాకారం, వాహనాల పార్కింగ్ కోసం వాహనశాల నిర్మిస్తాం. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే పెన్నా ఘాట్‌ను ఆధునీకరించి సుందరీకరిస్తాం ఈ అభివృద్ధి పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసే బాధ్యతను ధర్మకర్తల మండలికి అప్పగించాం. అందరి సహకారంతో ఈ దేవస్థానాన్ని అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.

# నెల్లూరు గడ్డపై.. పసుపు పండుగా!

: మహానాడు నిర్వహణ జిల్లా ఆత్మగౌరవ ప్రతీక
: ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి
: నాయుడుపేట నుంచి సింగరాయకొండ వరకు పసుపు తోరణాలు..
క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన
: సమష్టి కృషితో విజయవంతం చేస్తాం
: బీద రవిచంద్ర , కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి






**కొడవలూరు,మే 10 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వార్షిక పండుగ 'మహానాడు'కు నెల్లూరు వేదిక కావడం జిల్లా ఆత్మగౌరవానికి నిదర్శనమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొడవలూరు మండల పరిధిలోని రేగడచెలిక వద్ద గల ఇఫ్కో కిసాన్ ప్రత్యేక ఆర్థిక మండలిలో మహానాడు వేదిక పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.

**వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ..** ఈ పసుపు పండుగను కేవలం ఒక పార్టీ కార్యక్రమంగా కాకుండా, నెల్లూరు ప్రజలందరి ఇంటి పండగలా, తమ ఇంట్లో జరిగే శుభకార్యంలా భావించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక జరుగుతున్న ఈ తొలి మహానాడు నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ..** 44 ఏళ్ల పార్టీ చరిత్రలో మహానాడు నిర్వహించే అవకాశం నెల్లూరుకు కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్కు జిల్లా నాయకత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అంతటా పండుగ వాతావరణం తెచ్చేలా అన్ని చోట్లా భారీ ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ నెల 13న ఇఫ్కో కిసాన్ సెజ్లో మహానాడు కమిటీల సమావేశం జరుగుతుందని, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ సహకారంతో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.

**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..** జిల్లాకు మహానాడు రావడం ప్రతి కార్యకర్తకు ఎంతో సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా నేతల పర్యవేక్షణలో ఇఫ్కో కిసాన్ సెజ్లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నాయుడుపేట నుంచి సింగరాయకొండ వరకు జాతీయ రహదారి పొడవునా పండుగ శోభ తెచ్చేలా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రత్యేక బాధ్యత తీసుకుని పనిచేస్తున్నారని తెలిపారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త మంతెన సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, నెలవల విజయశ్రీ, ఇంటూరి నాగేశ్వరరావు, కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, కాకర్ల సురేష్ ప్రత్యేక పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్పొరేషన్ అధ్యక్షులు కేకే చౌదరి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, పరసా రత్నం, గంగోడు నాగేశ్వర రావు, రూప్ కుమార్ యాదవ్, బొమ్మి సురేంద్ర, నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, జెన్ని రవణయ్య, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల చైతన్య, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, దాట్ల చక్రవర్ధన రెడ్డి, మదన్ కుమార్ రెడ్డి, గుత్తికొండ కిషోర్, చెంచు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంతో ఎంపీ వేమిరెడ్డి దంపతుల భేటీ



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిల్లాలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్లు, జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి ఆనంతో సుదీర్ఘంగా చర్చించిన ఎంపీ వేమిరెడ్డి దంపతులు మంత్రి ఆనం తనయ ఆనం లీలా కైవల్య రెడ్డితో ఆప్యాయంగా ముచ్చటించిన ఎంపీ వేమిరెడ్డి దంపతులు

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మే 10, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఆలయానికి రూ.10లక్షల విరాళం
## - మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త-వైద్యం** కుల మతాలకు అతీతంగా అడిగిన వారికి లేదనకుండా, కాదనకుండా ఆర్థిక సహాయం అందించే రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మరో విరాళం ప్రకటించారు. నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి తన వంతుగా నారాయణ గ్రూప్స్ నుంచి పది లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. నెల్లూరు పదో డివిజన్‌లో 1.7 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సీతా రాముల ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అర్చకులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. 1.70 కోట్లతో నూతన మండప నిర్మాణానికి ఆలయ కమిటీ శ్రీకారం చుట్టిందన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు అభినందనలు తెలిపారు. ఆలయానికి స్థలం కేటాయించిన రామచంద్ర నాయుడు, మంకు వెంకటేశ్వర్లులకు ధన్యవాదాలు తెలిపారు. తన వంతుగా ఆలయ నిర్మాణానికి నారాయణ గ్రూప్స్ నుంచి 10 లక్షలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సంజీవ నాయుడు, సభ్యులు రంగయ్య నాయుడు, సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిలో ఘనంగా సాగిన హనుమాన్ భక్త శోభాయాత్ర



కషాయమయమైన బుచ్చిరెడ్డిపాళెం
హిందూ సమాజం రూపంలో ఆంజనేయుడు : స్వామి కమలానందభారతీస్వామి







**బుచ్చి మే 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో ఆదివారం హనుమాన్ భక్త శోభాయాత్ర ఘనంగా సాగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ భువనేశ్వరి పీఠాదిపతి (గన్నవరం) శ్రీశ్రీశ్రీ కమలానందభారతీస్వామి,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ప్రాంత ప్రచార ప్రసార ప్రముఖ భయ్యావాసు, మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ,ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ్ నేలనూతల శ్రీదర్, బాలు సుబ్బారావు, డాక్టర్ రాఘవరెడ్డి, పెట్లూరి కృష్ణయ్య, అండగుండ శ్రీనివాసులు,ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలు పాల్గోన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ఈకార్యక్రమంలో పాల్గోనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గత సంవత్సరం కూడా బుచ్చిలో హనుమన్ భక్త శోభాయాత్ర అద్బుతంగా జరిగింది. ప్రజలందరికి శ్రీరామచంద్రుడు, ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీస్వామి మాట్లాడుతు హిందూ సమాజం హనుమంతుని రూపంలో శక్తివంతం కావాలని శక్తి ప్రదర్శన జరపాలని ఈరోజు బుచ్చిరెడ్డిపాళెంలో హనుమంతుడు సమాజ రూపంలో వచ్చాడని స్వామి కొనియాడారు. డిఎల్‌ఎన్ఆర్ హైస్కూల్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ జొన్నవాడ ఆర్చీ సెంటర్, వైఎస్ఆర్ బొమ్మ, గాందీబొమ్మ సెంటర్ మీదుగా చెన్నూరు రోడ్డు నుండి కోదండరామస్వామి ఆలయం వరకు పెద్దఎత్తున మోటార్ బైకు ర్యాలీ సాగింది. మహిళలు సైతం పెద్దఎత్తున బైకులు వేసుకొని ర్యాలీలో పాల్గోని జై...శ్రీరాం.... జై వీరహనుమాన్ అంటు నినదించారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు.పురవీధులన్ని కాషాయమైమయ్యాయి.

# మహిళా సాధికారితకు టీడీపీ పెద్ద పీట

- విప్ కంచర్ల శ్రీకాంత్
- సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు, వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ





**వింజమూరు, మే 10, ప్రభాతవార్త** మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళలను మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ, వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమానికి సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీతో కలిసి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద కుటుంబం. కార్యకర్త నుంచి అధినేత వరకు అందరం కుటుంబ సభ్యులమే. కుటుంబ సమస్యలను శాంతియుతంగా చర్చించి పరిష్కరించుకుంటున్నట్లుగానే పార్టీలో వచ్చే సమస్యలను కూడా పరిష్కరించుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి అని కంచర్ల శ్రీకాంత్ అన్నారు. రాష్ట్రం ఎంత ఇబ్బందుల్లో ఉన్నా ప్రతి నెల 1వ తేదీన పింఛన్లు అందిస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల కృషిని కొనియాడారు. వయసు మీద పడినా ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబుకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తల కోసం ప్రత్యేక ప్రణాళిక:** కార్యకర్తలకు ఎలాంటి కష్టం రాకుండా నారా లోకేష్ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని, గ్రామ స్థాయిలో కార్యకర్త చేసిన పనులను అధిష్టానం స్వయంగా పరిశీలించేలా ఆ ప్రణాళిక ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కొండాపురం, కలిగిరి, వింజమూరు మండలాలకు చెందిన వీఓఏలకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, దీని పరిష్కారానికి తమకు సహకరించాలని కాకర్ల సురేష్ విప్ కంచర్ల శ్రీకాంత్‌ను కోరారు. వీఓఏలకు వేతనం తక్కువగా ఉందని, తగిన సంక్షేమం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సోమశిల నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంతానికి తీసుకురావాలని, ఇటీవల ముఖ్యమంత్రి వింజమూరు పర్యటనలో పాతూరు చెరువుకు రాజవోలు నుంచి నీరు తెప్పించేందుకు రూ.35 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ పనులు పూర్తయితే ప్రాంతంలోని చెరువులన్నీ నిండి నీటి సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**రూ.50లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ:** నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.50లక్షల చెక్కులను పంపిణీ చేశారు. వింజమూరు మండలానికి చెందిన 8 మందితో పాటు నియోజకవర్గంలోని అనిన మండలాల బాధితులకు చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, విప్ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు వనిపెంట హైమావతి, మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షులు గురిజాల గోపి, ఉపాధ్యక్షులు ఎమ్మెస్ నాయుడు, సొసైటీ చైర్మన్ నల్ల వెంకటేశ్వర్లు యాదవ్, పాములపాటి మాల్యాద్రి, టెలికాం సభ్యులు అనూష, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, దుద్దిగుంట శ్రీనివాసరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, వేమూరు దొరస్వామి నాయుడు, ఇతర మండలాల టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల రుణం తీర్చుకుంటా

- మంత్రి నారాయణ - నెల్లూరు సుందరీకరణే లక్ష్యం
- పార్కులు, ఛార్జింగ్ స్టేషన్లకు మంత్రి నారాయణ శ్రీకారం
- మహానాడుపై వైసీపీ నేతల విమర్శలు హాస్యాస్పదం
- మహానాడు నిర్వహణ మా పార్టీ అంతర్గత విషయం
- బాలుడి కోరిక మేరకు అద్భుతమైన పార్కు నిర్మాణం
- నెల్లూరులో త్వరలో 200 ఈ ఆటోలు



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు సిటీని సుందరంగా తీర్చిదిద్దమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. వెంకటేశ్వరపురంలో 40 లక్షలతో ఈ ఆటో ఛార్జింగ్ స్టేషన్ ప్రహరి గోడకు శంకుస్థాపన చేసిన మంత్రి నగరానికి వచ్చిన 200 ఈ ఆటోలను ఈ నెలాఖరుకల్లా ప్రారంభిస్తామని తెలిపారు. 1.40 కోట్లతో రేబాల వారి వీధిలో నిర్మిస్తున్న పార్కును, ఏసీ ఫంక్షన్ హాల్, అత్యాధునిక జిమ్ పనులను పర్యవేక్షించారు. ఎన్నికల సమయంలో ఒక బాలుడికి ఇచ్చిన మాట మేరకు ఈ పార్కును అద్భుతంగా తీర్చిదిద్దుతున్నానని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి తెలిపారు. మహానాడు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి తప్పు పట్టారు. మహానాడు నిర్వహణ పూర్తిగా తమ పార్టీ అంతర్గత విషయమని, నెల్లూరులో ఇప్పటి వరకు నిర్వహించని కారణంగానే తమ అభ్యర్థన మేరకు ఈ ఏడాది ఇక్కడ నిర్వహస్తున్నారని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ నేత్రజ్యోతి ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ కపిర శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ షఫియ, టీడీపీ ముఖ్య నేతలు ముజీర్, జహీర్, షాహిద్, జమీర్, తిరుమల నాయుడు, బీసీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కావలి ప్రభుత్వ పాటశాలల టాపర్లకు ఘన సత్కారం



**కావలి, మే 10 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణానికి చెందిన వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన మొత్తం 27మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా సత్కరించి ప్రోత్సాహక బహుమతులు అందజేవారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి హాజరై ఆర్యవైశ్య మిత్ర మండలి సభ్యులు, ఆలయకమిటి ప్రతినిదులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తొందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనపరస్తుండడం సంతోషకరమన్నారు. ఈ విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వ విద్యావిధానానికి నిదర్శమన్నారు. విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చునని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ ఉపాధ్యాయులకు కుటుంబానికి,ఊరుకు మంచి పేరు తేవాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో శ్రమిస్తున్నారని తదెలిపారు. ఈ అభినందన సబలో ఆర్యవైశ్య మిత్రమా మండలి ప్రతినిదులు చవల రామక్రిష్ణ, కోట రమేష్, వాయుగుండ్ల వెంకటేశ్వర్లు, సభ్యులు, అన్నదాత మణి, ఎంఈఓ గోవిందయ్య, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాషాయ జెండాలతో రెపరెపలాడిన కలువాయి
## రామనామ సంకీర్తనలతో వేడుకగా సాగిన హనుమాన్ శోభాయాత్ర



**కలువాయి మే 10 ప్రభాతవార్త :** జై శ్రీరాం.....జై జై శ్రీరాం..... అంటు కలువాయి పురవీధులలో కాషాయ జెండాలతో అత్యంత వేడుకగా హనుమాన్ భక్త శోభాయాత్ర అట్టహాసంగా సాగింది. హనుమాన్ భక్త మండలి, కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమరసతా సేవా ఫౌండేషన్ గ్రామ యువకుల ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. హనుమజ్జయంతి ఉత్సవాల లో భాగంగా మండల కేంద్రమైన కలువాయిలో ఆదివారం హనుమాన్ భక్త శోభాయాత్రను స్దానిక శివాలయం నుండి షిర్డిసాయిబాబా మందిరం వరకు నిర్వహించగా యువకులు,మహిళలు పెద్దఎత్తున కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు .హనుమాన్ భారీ చిత్రపటాన్ని అలం కరించి గ్రామంలో ఉత్సవాన్ని నిర్వహించారు. చిన్నారుల కోలాటాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు పెద్దఎత్తున బాణా సంచా కాలుస్తు రామ.. హనుమ నినాదాలతో హోరెత్తించారు. గ్రామంలో జరిగిన ఈ ర్యాలీ ను ప్రజలు పరవశించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా రాపూరు సిఐ మక్కినేని శ్రీనివాసరావు, ఎస్ఐ కోటయ్య ఆద్వర్యంలో పెద్ద ఎత్తున బందో బస్తు నిర్వహించారు.ఈకార్యక్రమంలో యువకులు ఉద్యోగస్తులు,మహిలు,పలు వ్యాపారరంగాలకు సంబందించిన వారు పెద్దఎత్తున పాల్గోనగా పడమటి వీధి యువకులు ఈకార్యక్రమాన్ని నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ద కనబరచారు.

## చల్లా జ్యోత్స్న దేవికి డాక్టరేట్



**కలువాయి మే 10 ప్రభాతవార్త :** కలువాయికి చెందిన చల్లా జ్యోత్స్న దేవికి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం తిరుపతి నుండి డాక్టరేట్ పొందినట్లు కుటుంబసభ్యులు ఆదివారం తెలిపారు. ఈ మేరకు గత నెల 29 న ఉత్తర్వులు అందగా మేనేజమెంట్ విభాగంలో ప్రొఫిసర్ పి.రఘునాదరెడ్డి, పర్యవేక్షణలో అనాలసిస్ ఆఫ్ ఎంప్లాయి రిటెన్షన్ స్ట్రాటజీస్ ఇన్ ఫుడ్ అండ్ బివరేజి ఇండస్ట్రీ అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రందానికి జ్యోత్స్న దేవికి డాక్టరేట్ ప్రధాన చేశారని తెలిపారు. చల్లా విజయభాస్క ర్రెడ్డి,కోమలమ్మ కుమార్తె జ్యోత్స్నదేవికి ఈ సందర్బంగా గ్రామస్తులు కుటుంబసభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అల్లి మడుగు సంఘంలో కార్డెన్ సెర్చ్





**బిట్రగుంట మే 10 ప్రభాతవార్త :** బోగోలు మండలం అల్లి మడుగు సంఘంలో ఆదివారం వేకువజామున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కావలి డిఎస్ పి సూచనలు మేరకు కావలి రూరల్ సీఐ శివ శంకర్ ఆధ్వర్యంలో అల్లూరు, దగదర్తి, బిట్రగుంట పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కాటన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని హోదా చేసి అసాంఘిక కార్యకలాపాలు, మారణాయుధాలు, గంజాయి, సారాయి వంటివి ఉన్నాఏమోనని పరిశీలించారు. ఈ దాడుల్లో 22 బైకులు రెండు ఆటోలు ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి సక్రమం అయితే వారికి ఇవ్వడం జరుగుతుందని లేనిపక్షంలో క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచూ అసాంఘిక శక్తులను ఉక్కు పాదంతో అణచివేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట అల్లూరు దగదర్తి ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే



**బిట్రగుంట, మే 10, ప్రభాతవార్త :** ప్రపంచ మాతృ దినోత్సవ రోజు సందర్భంగా బిట్రగుంట వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్స్ డే ని ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ను బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎఫ్ఏ రాజు షేక్ నూరుద్దీన్ ఆధ్వర్యంలో 70 ఏళ్ల పైబడిన మాతృమూర్తులను వారి వారి ఇండ్లలో కలిసి వారిని సన్మానం చేయడం జరిగింది. కుటుంబం లో తల్లి పాత్ర చాలా గొప్పదని తల్లి జగతికి మూల కారణం అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జీవన్ కుమార్ ఆవుల సుధాకర్, రాగాల శ్యామ్, బోగిరి ఆమోసు, కే ఎస్ రాజారత్నం, బోట్లగుంట ఉమామహేశ్వర్ రావు తదితరులు పాల్గొనారు.

# పేదవాడి సొంతింటి కళ జగనన్నతోనే సాధ్యం

**– బ్రహ్మదేవం జగనన్న కాలనీని సందర్శించిన మాజీ మంత్రి కాకాణి**




**ముత్తుకూరు, మే 10, ప్రభాతవార్త :** పేదవాడి సొంతింటి కళ జగనన్నతోనే సాధ్యమని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మదేవం గ్రామంలో జగనన్న కాలనీని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి సందర్శించారు. బాణాసంచా పేల్చుతూ, మేళ తాళాలతో గజమాలలతో మాజీ మంత్రి కాకాణికి ప్రతి గడపలో పూలు చల్లుతూ జగనన్న కాలనీ వాసులు ఆత్మీయ స్వాగతం పలికారు. జగనన్న కాలనీలో నిర్మించిన గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి. లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్ల వివరాలను అడిగి తెలుసుకుని, లబ్ధిదారులతో మమేకమై, కాలనీ నివాసితులతో కాకాణి ఆత్మీయంగా ముచ్చటించారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని, ఇళ్లల్లో కాపురాలు ఉంటున్న కుటుంబాలు, తమకు ప్లాట్లు కేటాయించి, ఇళ్ళు నిర్మించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వం తిరిగి వచ్చి ఉంటే తమకు రోడ్లు, సైడ్ కాలవలు లాంటి మౌలిక సదుపాయాలు కూడా పూర్తి చేసి ఉండే వారిని, కూటమి ప్రభుత్వం తమను పట్టించుకోవడంలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. లక్షలాది రూపాయలు విలువైన ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ళు నిర్మించి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేసారు. తమకు సైడ్ డ్రైన్లు, సిమెంట్ రోడ్లు లేవని, వర్షం వస్తే ఇబ్బందులు పడుతున్నామని కాకాణికి జగనన్న కాలనీవాసులు తెలిపారు. జగనన్న వచ్చి ఉంటే మౌలిక సదుపాయాలన్నీ పూర్తి అయ్యేవని, రాబోయే ఎన్నికల్లో గెలిచి జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేస్తామని కాకాణి హామీ ఇచ్చారు. దశాబ్దాలుగా ఇంటి స్థలం లేక అనేక అగచాట్లు పడుతున్న తమకు, ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇళ్ల మంజూరు చేసి, ఇళ్ళు నిర్మించుకునే అవకాశం కల్పించడంతో పాటు, తన భార్య అనారోగ్యానికి గురై డయాలసిస్ చేయించుకునే పరిస్థితిలో తనకు పదివేల రూపాయల పెన్షన్ మంజూరు చేసి జగనన్న ఆదుకున్నాడని పేర్కొంటూ భావోద్వేగానికి గురైన మారుబోయిన సురేంద్ర దంపతులు జగనన్న పుణ్యాన సొంత ఇళ్లు కట్టుకుని, శ్రద్ధగా చదువుకుంటూ, క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ తాను ఎనిమిది ప్రపంచ రికార్డులు స్కేటింగ్ పోటీలలో నెలకొల్పానని, తాను ఎంతో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లడానికి జగనన్నే కారణమంటూ కాకాణికి చిరంజీవి శ్రీజ తెలియజేసారు. అనేక సంవత్సరాలుగా అద్దె ఇంట్లో కాపురం ఉంటూ అనేక అవస్థలు పడుతున్న తమకు ఇళ్ల ప్లాటు ఇవ్వడంతో పాటు ఇళ్లు మంజూరు చేయడంతో చక్కని ఇళ్లు కట్టుకుని ఇద్దరు పిల్లలతో సంతోషంగా ఉంటున్నామని, సంతోషాన్ని వ్యక్తం చేసిన టైల్స్ మేస్త్రి మస్తాన్ దంపతులు బ్రహ్మదేవం సచివాలయం దగ్గర తమ గిరిజనులకు లేఅవుట్ వేసి, ప్లాట్లు పంపిణీ చేసిన స్థలాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ నాయకులు లాగేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారని, తమ ప్లాట్లు తమకు ఇచ్చి, ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కాకాణికి గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. గిరిజనుల ఇళ్ల అర్ధాంతరంగా ఆపివేశారని, స్థానిక నాయకుడు మస్తాన్ ఇళ్ళు కట్టడానికి వీలులేదని తెలుగుదేశం పార్టీ నాయకులు హుకుం జారీ చేయడంతో, తమ ఇళ్ళు అర్ధాంతరంగా ఆగిపోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న హయాంలో ప్లాట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా అడ్డుకుంటున్న తమకు న్యాయం చేయాలని కాకాణికి గిరిజనుల వేడుకున్నారు. పర్యటన పొడవునా సామాన్య ప్రజలతో కలిసి నడుస్తూ, వారి కష్టసుఖాలను కాకాణి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు తమకు గూడు కల్పించినందుకు జగనన్నకు కాకాణికి కృతజ్ఞతలు తెలపగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని హామీ ఇచ్చారు. పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు (587) సాధించిన బ్రహ్మదేవం గ్రామానికి చెందిన విద్యార్థిని కాళంగి లక్ష్మి శ్రావ్యను, శాలువా కప్పి, మెమొంటో (జ్ఞాపిక) అందజేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి గండవరం సుగుణ, స్థానిక నాయకులు కట్టా సుబ్రమణ్యం, జమీలు, అగ్ని, పల్లంరెడ్డి జనార్ధన్ రెడ్డి, దువ్వూరు తేజా రెడ్డి, తిన్నెలపూడి బ్రహ్మానందం, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయ లోపం పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శాపం



**బిట్రగుంట మే 10 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట ఎల్ సి గేట్ 144వ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్ అండ్ బి, రైల్వే శాఖల సమన్వయ లోపం ప్రయాణికులకు శాపంగా మారింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎల్ సి గేట్ల వద్ద అవసరమైనచోట్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం,అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. గతంలో రైల్వే మరియు రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో వీటి నిర్మాణానికి అయ్యే ఖర్చును చెరిసగం బరిస్తూ వచ్చాయి. కానీ సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరత కారణంగా నిధులు మంజూరు చేయకపోవడంతో వీటి నిర్మాణాలు పూర్తయ్యేందుకు నోచుకోలేదు. దీంతో రైల్వే శాఖ గతి శక్తి పథకం కింద పూర్తిగా వారే ఖర్చు చేసేలా నిర్ణయం తీసుకుంది. అయితే నిత్యం ట్రాఫిక్‌తో ఉదయం సాయంత్రం వేళలా ప్రయాణికులకు నరకయాతన కనిపిస్తున్న 144 ఎల్ సి గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణా నికి అనుమతులు గత పది సంవత్సరాల కిందటే మంజూరు అయ్యాయి.అయితే రైల్వే శాఖ దీని నిర్మాణానికి సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికీ ఆర్ అండ్ బి శాఖ నిరక్ష ్యంతో డి పి ఆర్ రూపొందించడంలోనూ, డిజైన్ రూపకల్పనలోనూ తీవ్ర జాప్యం చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం జిల్లా కలెక్టర్ల సమావేశాల్లో రైల్వే ఫ్లై ఓవర్ల పెట్టి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలిస్తున్న ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ముఖ్యమంత్రి ఆదేశాల కే విలువ లేకుండా పోయింది.ఇందులో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు పార్ల మెంటు సమావేశాల్లో సభ దృష్టికి తీసుకోవడంతో పాటు రైల్వే బోర్డు దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకుని వెళ్లారు. కానీ ఇంతవరకు పురోగతి లేదు. కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకట కృష్ణా ండ్డి సైతం రైల్వే అధికారులు ను తీసుకుని వచ్చి ఇక్కడ కష్టాలలను వివరించడంతో పాటు తాను ఈ ప్రాంత వాసులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేసినప్పటికి ఇదుగో, అదుగో అని అధికా రులు చెప్పున్నా పనులు ప్రారంభం కాలేదు.రైల్వే శాఖ అధికారులు మాత్రం తమకు ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు సహకరించడం లేదని వారు ఆక్రమణలు తొలగించి భూసేకరణలో ఎవరికైనా నష్టపరిహారం చెల్లించాలన్న తాము సిద్ధంగా ఉన్నామని పనులు కూడా యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేసి ప్రయాణి కులకు అంతరాయం లేకుండా చేస్తామని పదే పదే చెబుతున్నారు. మరి ఎందుకు ఆర్ అండ్ బి శాఖ నిరక్ష ్యం ప్రదర్శిస్తుందో ఉన్నతా ధికారులకే తెలియాలి. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ గా ఉన్న హిమాన్సు శుక్ల జిల్లాని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తూ పెండింగ్ ఉన్నచోట్లా భూ సేకరణ సమస్యలు పరిష్కారం చేస్తున్నారు.ఇక్కడ సమస్య పరిష్కరించ లేక పోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల రైల్వే శాఖ మూడు లైన్లు ద్వారా రైళ్ల రాకపోకలు కొన సాగిస్తుంటే మరింత ప్రయాణికులు అసౌకర్యంగా తయారైంది. రైల్వే గేటు మూత వేస్తే గంటల తరబడి వాహనాలు నిలబడిపోయి ద్విచక్ర వాహన దారులు సైతం ట్రాఫిక్కు సమస్య ను ఎదుర్కొం టున్నారు. అంతేకాకుండా పడమర వైపు నుండి అత్యవసరంగా 108 వాహనాలు ద్వారా ప్రమాదకర స్థితిలో ఉన్న రోగులను తీసుకువెళ్లాలంటే రైల్వే గేటు తీసేలోగే వారి ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ గేట్ల వద్ద ఫ్లై ఓవర్, బాక్స్ టైపు నిర్మాణాలకు ఇకనైనా జిల్లా కలెక్టర్ శ్రద్ద చూపి యుద్ధ ప్రాతిపదికపై పూర్తిచేసేలా ఆయా శాఖలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు కూడాతమ వంతు బాధ్యత గా ఆయా శాఖల వద్ద సమన్వయం లోపించకుండా చూడాల్సిన బాధ్యత వారి పైన ఎంతైనా ఉంది. ఇకనైనా వీరు స్పందించి ప్రయాణికుల కష్టాలు నెరవేరస్తారో లేదో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 12న హనుమజ్జయంతి

**బిట్రగుంట మే 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని శ్రీ చెన్నకేశవ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 12వ తేదీన హనుమ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జరిగే పూజ కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని ఈ స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## 13 వ అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ చాంపియన్ షిప్
## ఫైనల్ పోటీలు తిలకించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**సంగం మే 10 ప్రభాతవార్త :** సంగం మండలం దువ్వూరులో ఉత్కంఠ భరితంగా సాగుతున్న 13 వ అంతర్ జిల్లా బీచ్ కబడీ చాంపియన్ షిప్ ఫైనల్ పోటీలును దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి, కైవల్యారెడ్డి తిలకించారు. నిర్వాహకులు,క్రీడాకారులు,బీచ్ కబడీ అసోసియేషన్ వారు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి ఆనం రామానారాయణరెడ్డిని గజమాలలతో ఘనంగా సన్మానించారు. మంత్రి క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. క్రీడా స్ఫూర్తితో క్రీడలను ఆడాలని క్రీడాకారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కబడీ అభిమానులు, స్దానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గోన్నారు.



## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**



**నెల్లూరు, మే 10 ప్రభాతవార్త :** పేద ప్రజలకు అందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు వెంకటాచలం సీతారాం టోల్‌ప్లాజా వద్ద సివిల్ సప్లైస్ శాఖ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా AP 39 T 3519 నంబరు గల లారీలో సుమారు 33 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ బియ్యం గుంటూరు జిల్లా నుంచి తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న లారీతో పాటు పీడీఎస్ బియ్యాన్ని సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో భద్రపరిచి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పీడీఎస్ సరుకుల అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగు తుందని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సి. లక్ష్మీ నారాయణ రెడ్డి, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్, నెల్లూరు, సైమన్ బాబు, CSDT వెంకటాచలం, వెంకటేశ్వర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, నెల్లూరు, సురేష్, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## గాంధీబొమ్మ సెంటర్ లో ఐ లవ్ నెల్లూరు నేమ్ బోర్డును
## ఆవిష్కరించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 10 ప్రభాతవార్త :** మంత్రికి ఘన స్వాగతం పలికిన నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి,టీడీపీ నేతలు.మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వాళ్ల దేశాన్ని ,రాష్ట్రాన్ని,జిల్లాను అభిమానిస్తారు అలాగే నెల్లూరుపై జిల్లావాసు లకు ప్రేమ పెంచాలని నుడా చైర్మన్ ఆలోచన అందుకే ఐ లవ్ నెల్లూరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారుఅందులో భాగంగానే గాంధీబొమ్మ సెంటర్ లో నేమ్ బోర్డు ను ప్రారంభించాము ఐ లవ్ నెల్లూరు కార్యక్రమానికి అందరూ సహకరించాలి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ సహకారంతో ఐ లవ్ నెల్లూరు ని విజయవంతం చేస్తామంత్రి లోకేష్ సహకారంతో విద్యావ్యవస్థలో మంత్రి నారాయణ విప్లవాత్మక మార్పులు తెచ్చారు ప్రభుత్వ స్కూల్స్ లో నాణ్యమైన విద్య అందేలా చేస్తున్నారునగరంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు మంత్రి నారాయణ వస్తున్న ప్రజాదరణ చూసి వైఎస్ఆర్సీపీ నేతలు జీర్ణించుకోలేకున్నారుఅసత్య ఆరోపణలతో అవాకులు చవాకులు పేలుతున్నారు

## ఆర్‌పిఐ పార్టీలో మహిళలు చేరికలు



**నెల్లూరు కార్పోరేషన్, మే 10 ప్రభాతవార్త :** ఆర్‌పిఐ పార్టీ నెల్లూర జిల్లా మహిళా అధ్యక్షురాలు గరికపాటి స్వప్న ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ మాబు సమక్షంలో ఎస్. శిల్పా గరికిపాటి సుమతి, షేక్ సారియా, షేక్.ఇలియాజ్ గరికపాటి జోసెఫ్, ఏలియా, గరికపాటి జోయల్ అందరిని పార్టీ కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.మాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళల కోసం చేసిన త్యాగాలను తెలుసుకొని మహిలలు మా పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ మహిలలకు. రిజర్వేషన్, ఓటుహక్కు సమాన ఆస్తిహక్కుల కోసం పోరాడి తన కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్టపు రంగారావు, బత్తల మధుసూదన్ దుంపల సుబ్బారావు, వాటంబేటి నాగేంద్ర, తూపిలి వంశీక్రిష్ణ, సుజిత్, రవికుమార్, ప్రకాష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

– ఒకటవపట్టణ సిఐ శేఖర్ బాబు



**గూడూరు, మే 10, ప్రభాతవార్త :** నేరాల కట్టడికే కార్డన్ సెర్చ్ అని గూడూరు ఒకటవ పట్టణ సిఐ శేఖర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణ పరిధిలోని జనార్ధన్ రెడ్డి కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనుమానితులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. సరైన పత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలు పట్ల అవగాహన కల్పించారు. ఈయన వెంట ఒకటవ పట్టణ ఎస్ఐ మనోజ్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి చేయూతనిచ్చిన ప్రగతి సేవా సంస్థ



**గూడూరు, మే 10, ప్రభాతవార్త :** గూడూరు పట్టణానికి చెందిన ప్రగతి సేవా సంస్థ మరోసారి తన ఉదారతను చాటుకుంది. పట్టణంలోని అశోక్ నగర్‌కు చెందిన మణికంఠ అనే పెయింట్ కార్మికుడు, పని చేస్తూ ప్రమాదవశాత్తు పైనుండి జారిపడటంతో తన రెండు కాళ్లను కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న ప్రగతి సేవా సంస్థ ప్రతినిధులు సభ్యులు స్పందించి, తమ వంతు సామాజిక బాధ్యతగా అతనికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆదివారం కుమ్మరి వీధిలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మణికంఠ కుటుంబానికి పది వేల రూపాయల నగదును సంస్థ సభ్యుల ఆర్థిక తోడ్పాటుతో అందజేశారు. ఈ సందర్బంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే ప్రగతి సేవా సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఒక సామాన్య కార్మికుడు ప్రమాదానికి గురై కాళ్లు కోల్పోవడం అత్యంత బాధాకరం. మా సంస్థ సభ్యులందరి సహకారంతో ఈ చిన్న మొత్తాన్ని అందజేశాం. భవిష్యత్తులో కూడా మణికంఠ వంటి బాధితులకు మా సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా కుటుంబ సభ్యులు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, రమేష్ బేకరీ అధినేత రమేష్, ఐటిఐ ప్రభాకర్, నవీన్ జయకుమార్, గోల్డ్ షాప్ మల్లీ, కృష్ణారెడ్డి, సంచి మును ప్రసాద్, వెంకట్రావు, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు

– 11 నుంచి 13 వరకు మహాకుంభాభిషేక వేడుకలు



**తోటపల్లి గూడూరు, మే 10, ప్రభాతవార్త:** మండలంలోని కోడూరు పంచాయతీ మహాలక్ష్మిపురం గమళ్లపాలెంలో శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో శ్రీ సీతారామస్వామి, లక్షణ ఆంజనేయ స్వామి విమాన శిఖర నూతన విగ్రహ ప్రతిష్ఠ మహాకుంభాభిషేక కార్యక్రమాలు ఈ నెల 11, 12, 13 తేదీలలో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆగమ పండితులు, వాస్తు సిద్ధాంతి నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి పర్యవేక్షణలో నిర్వహించబడనున్నాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, మహాకుంభాభిషేకం, ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## కోడూరు పంచాయతీలో నేడు ఎమ్మెల్యే సోమిరెడ్డి పర్యటన



**తోటపల్లి గూడూరు, మే 10, ప్రభాతవార్త:** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో పర్యటించనున్నారు. ఈ సందర్బంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది. ఈ నెల 11వ తేది సోమవారం సాయంత్రం 4 గంటలకు కోడూరు పంచాయతీ పరిధిలో నిర్వహించే కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం కోరింది.

## "చెన్ను" వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే "మేకపాటి"



**మర్రిపాడు, మే 10, ప్రభాతవార్త :** మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తమ స్వగ్రామమైన మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో చెన్ను వెంకటసుబ్బారెడ్డి కుమారుడు చెన్ను ప్రతాప్‌రెడ్డి , సింగారెడ్డి రవీంద్రారెడ్డి-లక్ష్మీదేవిల కుమార్తె వెంకటశృతి వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరిని ఆయన ఆప్యాయంగా పలుకరించారు.

## సిఆర్‌పిఎఫ్ జవాన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**మర్రిపాడు, మే 10, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని ఆహెరి ప్రాంతంలో సిఆర్‌పిఎఫ్ 9వ బెటాలియన్ ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో స్వర్గస్తులైన మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామానికి చెందిన నూకరెడ్డి శేఖర్‌రెడ్డి కుటుంబాన్ని ఆదివారం మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌ఎడ్డి పరామర్శించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నూకరెడ్డి కుటుంబంతో తనకెంతో అనుబంధం ఉందని ఈ విషయం తెలిసిన వెంటనే ఎంతో బాధ కలిగించిందని, శేఖర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆకుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు.

## మబ్బుగుంటపాలెంలో మూడు గడ్డివాములు దగ్ధం



**దగదర్తి, మే 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మబ్బు గుంటపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం శ్రీరాముని ఉత్స వం సందర్భంగా బాణసంచా కాల్చే క్రమంలో గడ్డి వాము పై తారా జువ్వ పడి పక్కపక్కనే ఉన్న మూడు గడ్డివాములు పూర్తిగా దగ్ధమ య్యాయి.గ్రామస్తులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమా చారం ఇవ్వడంతో కావలి అగ్నిమాపక కేంద్ర సిబ్బంది చెలరే గుతు న్న మంటలను ఆర్పి ఎటువంటి ప్రమాదాలు సంభవిం చకుండా చర్యలు చేపట్టారు. గ్రామంలోని వంటేరు మహేంద్ర, మాల్యాద్రి, దారి శ్రీనివాసులకు చెందిన మూడుగడ్డి వాములు దగ్ధమయ్యాయని, సుమారు రూ.3లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

## అంకమ్మతల్లికి ఘనంగా గ్రామ పొంగళ్లు



**కోట, మే 10 ప్రభాతవార్త :** మేజర్ పంచాయతీ కోట పరిధిలోని శ్యామ సుందరపురంలో ఆదివారం గ్రామ దేవత అంకమ్మ తల్లికి భక్తులు గ్రామ పొంగళ్లు పెట్టారు. శ్యామసుందరపురం ప్రజలు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.సామూహిక పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని, పాడిప ంటలు పండాలని గ్రామదేవతను వేడుకున్నారు. డప్పు చప్పుళ్లు, బాణసంచా వేడుకల నడుమ ఆ ప్రాంతమంతా అమ్మవారి నామస్మ రణతో మార్మో గింది.

## 35 ఏళ్ల తర్వాత కలిసిన మిత్రబృందం



**కోట, మే 10 ప్రభాతవార్త :** కోటలోని ఎవికెఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు (1991-92) 10వ తరగతి విద్యార్థులు సందడి చేశారు. ఆదివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇందుకు వేదికైంది. విద్యార్థులంతా 35 ఏళ్ల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఆ మేరకు పాత జ్ఞాపకాలు, మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. ఒక్కొక్కరిగా వేదికపైకి వచ్చి ప్రస్తుతం ఏ రంగంలో ఎవరు ఏమి చేస్తున్నారో వివరించారు. పలువురు కాంట్రాక్టర్లుగా, ప్రజాప్రతినిధులుగా, రాజకీయ నాయకులుగా, ఇంజినీర్లుగా, లాయర్లుగా, ఉపాధ్యాయ రంగాల్లో.. ఇలా తాము పరిచయం చేసుకున్నారు. అనంతరం చదువు చెప్పిన గురువులైన సుబ్బారెడ్డి, కుంభాల కోటయ్య, ఈశ్వరరెడ్డి, ప్రసన్నమ్మ, ధనలక్ష్మిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల ఆర్గనైజర్లుగా యాకసిరి మధు, కూకర్ల మధుయాదవ్, మొబిన్, నారాయణ వ్యవహరించారు. దాదాపు 50 మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చారు.

## విద్యారుణం.. బ్యాంకుల చుట్టు తిరగనక్కర్లేదు

– విద్యాలక్ష్మి పోర్టల్‌లో నమోదుకు అవకాశం



**కోట, మే 10 ప్రభాతవార్త :** ఇంటర్ పూర్తయ్యాక ఉన్నత విద్యనభ్యసించడానికి పేద విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. చదువుకు అవసరమైన రుణాలు పొందేలా పీఎం విద్యాలక్ష్మి పోర్టల్ నిర్వహిస్తోంది. రుణాలు కావలసిన విద్యార్థులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేస్తే బ్యాంకులే నేరుగా రుణాలు మంజూరు చేస్తాయి. అవసరమైన వారు అవకాశాన్ని వినియోగించుకోవాలిదరఖాస్తు ఇలా.పీఎం విద్యాలక్ష్మి వెబ్‌సైట్‌లోకి వెళ్లి స్టుడెంట్ లాగిన్‌లో ఖాతా తెరవాలి. ఆధార్ సహాయంతో వివరాలు నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ ఫారంలో విద్యార్థి పేరు, చరవాణి నంబర్, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేశాక ఓటిపి వస్తుంది. దాన్ని ధృవీకరించి ఒక దశ పూర్తి చేసి, రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేయాలి. మీకు ఏ బ్యాంకు నుంచి రుణం కావాలో ఎంపిక చేసుకోవాలి. బ్యాంకు శాఖలో సంప్రదించిన దరఖాస్తు విధానంపై తగిన సూచనలిస్తారు. దరఖాస్తుదారుడు భారతీయ పౌరుడై ఉండాలి. నాణ్యమైన విద్యాసంస్థలో మెరిట్ ఆధారంగా ప్రవేశం పొందాలి. మేనేజ్‌మెంట్ కోటాలో చేరే వారికి రుణాలు ఇవ్వరు. వార్షిక ఆదాయం 8 లక్షల వరకు ఉన్న వారికి రూ.10 లక్షల రుణంపై మూడు శాతం వరకు వడ్డీ రాయితీ ఇస్తారు. కోర్సు మధ్యలో నిలిపేసినా, క్రమశిక్షణ కారణాలతో విద్యాసంస్థ నుంచి బహిష్కరణకు గురైనా రుణం ఆపేస్తారు. ఈ పథకం ద్వారా రుణాలకు పూచీకత్తు అవసరం లేదు. ప్రవేశ ట్యూషన్ రుసుముతో పాటు వసతి, రవాణా, తదితర ఫీజులు మొత్తం కలిపి రుణంగా పొందవచ్చు. దీనికి ఆధార్, పాన్‌కార్డులు, చిరునామా రుజువు చేసే పత్రం, అర్హత మార్కులు పత్రం, ప్రవేశ పరీక్ష ఫలితాల ధృవపత్రం, కోర్సులో ప్రవేశానికి విద్యాసంస్థ అందించే లెటర్, ఆధాయ ధృవపత్రం సమర్పించాల్సి ఉంటుంది.

## నేడు డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమం



**నెల్లూరు, మే10, ప్రభాతవార్త వైద్యం :** నెల్లూరు విద్యుత్ భవన్‌లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమం ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటల వరకు 0861-232047 నెంటర్‌లో నిర్వహించబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. అలాగే,ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ ప్రతి సోమవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సీఎండీ కార్యక్రమాన్ని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు 8977716661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఈ రాఘవేంద్రం కోరారు.

## చరిత్రలో నిలిచిపోయేలా సింహపురిగడ్డపై మహానాడు





**కొడవలూరు, మే 10, ప్రభాతవార్త :** సింహపురి గడ్డపై తొలిసారిగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. ఆదివారం కొడవలూరు మండలం రేగడిచెలిక వద్ద మే 27,28,29వ తేదీల్లో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే వెంకట రామారావు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్‌తో కలిసి సభా వేదిక ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా నెల్లూరు జిల్లాలో నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. రేగడిచిలుక పొద్దున ఇఫ్కో కిసాన్ సైజు ప్రాంగణంలో అత్యంత విశాలమైన స్థలంలో ఈ మహానాడు ఏర్పాట్లు చక చక జరుగుతున్నాయన్నారు. సభా ప్రాంగణం కోసం సుమారు 200 ఎకరాలు వాహనాలు పార్కింగ్ కోసం మరో 300 ఎకరాలను సిద్దం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఇఫ్కో కిసాన్ సైజు ప్రాంగణం ప్రహరీ గోడను తమ కంపెనీ నిర్మించిందని గుర్తు చేసుకున్నారు. లక్షలాది మంది కార్యకర్తలు అభిమానులు హాజరయ్యేలా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో నెల్లూరులో మహిళా సదస్సు సారా వ్యతిరేక ఉద్యమ సభలతో పాటు అనేక భారీ ర్యాలీలు సభలను విజయవంతంగా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు తొలిసారిగా మహానాడు నిర్వహించే అవకాశం రావడం గర్వకారణం అన్నారు. మూడు తరాలుగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ వచ్చిన నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా మహానాడును తెలుగుదేశం పార్టీ తెలుగు జాతీయ పండుగలా నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నాయకత్వంలో ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోయేలా అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ రియాజ్, మల్లంపాటి గురవయ్య నాయుడు, రైతు నరేంద్ర, కాకునూరు మల్లిఖార్జున, స్వర్ణ కొండయ్య, ఊస మాల్యాద్రి, బొగ్గవరపు వేణు తదితరులు పాల్గొన్నారు.

## కావలి డిపో వద్దు.. నెల్లూరు డిపో ముద్దు



**విడవలూరు, మే 10 ప్రభాతవార్త:** విడవలూరు మండల బస్సులను కావలి డిపోకు మార్చడాన్ని నిరసిస్తూ ఆదివారం అలగానిపాడులో గ్రామస్తులు ఆర్టీసీ బస్సును అడ్డుకుని నిరసన తెలిపారు. నెల్లూరు2 డిపో రద్దు నేపథ్యంలో, కేవలం 35 కి.మీ దూరంలోని నెల్లూరు1 డిపోలో కలపాల్సిన బస్సు లను, 100 కి.మీ దూరంలో ఉన్న కావలి డిపోకు కేటాయించడంపై ప్రయాణికులు మండి పడ్డారు. యూనియన్ నాయకుల ఒత్తిడితోనే అధికా రులు ఈ నిర్ణయం తీసుకున్నారని, దీనివల్ల సమయపాలన దెబ్బతిని నిత్యం నెల్లూరుకు వెళ్లే ఉద్యోగులు, కూలీలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి విడవలూరు రూట్ బస్సులను నెల్లూరు1 డిపోలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శీలు రవి, చేబ్రోలు జనార్దన్, పరుసు శీనయ్య, నావూరి వేణు, సుబ్రహ్మణ్యం, కాటమల వెంకటేశ్వర్లు, సవలం శీను, పి.గోపి, ఎస్.అనూక్, పొనుగోటి దయాకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజలు ముందుకు రావాలి

: తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, మే 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు నేరుగా అధికారులను కలిసి తమ సమస్యలను వినిపించే అవకాశం కల్పించబడుతుందని ఆమె తెలిపారు. ప్రజలు అవసరమైన పత్రాలతో హాజరై తమ సమస్యలను స్పష్టంగా వివరించాలన్నారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యమని తహశీల్దార్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు మే10 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద స్వామి ఆశ్రమంలో ఆదివారం నిత్యానందస్వామి 11వ ఆరాధన సందర్భాన్ని పురస్కరించుకుని కైలాసం ఆదిశేషారెడ్డి, గిరిజమ్మ దంపతులు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థ స్వామీజీ, రామానంద తీర్థ స్వామీజీ భక్తులు ఉన్నారు.

## హిందూ సనాతన ధర్మం కేవలం పూజలకు మాత్రమే పరిమితం కారాదు



**కోవూరు, మే10 ప్రభాతవార్త :** హిందూ సనాతన ధర్మం అనేది కేవలం పూజలకు పరిమితం కాదని, అది ఒక జీవన విధానమని కమలానంద భారత స్వామీజీ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో నిత్యానంద తీర్థస్వామీజీ 11వ ఆరాధన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం అనేది ఒక జీవన విధానమని, సమస్త మానవాళికి శాంతిని సదాచారాన్ని నేర్పే దివ్య మార్గం అన్నారు. ప్రతి మనిషి బాహ్య ప్రపంచంలో సుఖాలను వెతుక్కుంటూ పరిగెడుతున్నారన్నారు. కానీ అసలైన ఆనందం శాంతి తన అంతరంగంలోనే ఉన్నాయని, గ్రహించాలన్నారు. మన పూర్వీకులు మన ఇళవేల్పుల పండుగలు, ఆచారాలు కేవలం మూడ నమ్మకాలు కావని, నిరూపించారన్నారు. వాటి వెనుక అద్భుతమైన శాస్త్రీయత ఆరోగ్య సూత్రాలు, దీంతో పాటు మానసిక స్థైర్యాన్ని ఇచ్చే శక్తి దాగి ఉందన్నారు. తోటి మానవుడికి సహాయం చేయడం సమాజం శ్రేయస్సు కోసం పాటు పడడం అనేది భగవంతునికి చేసే నిజమైన పూజ అన్నారు. సత్యం అహింసా దయ క్షమాగుణాలు మానవ జీవితానికి ఆభరణాలు అని, వాటిని అలవరుచుకున్నప్పుడే సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సత్యానంద ఆశ్రమానికి సంబంధించి పురుషోత్తమ తీర్థ స్వామీజీ, రామానంద తీర్థ స్వామీజీలు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యమ్రకంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా వీరాంజనేయునికి పూజలు



**కోవూరు, మే10 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో సుప్రభాతం, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దువ్వూరు మస్తాన్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశ్వక్సేన ఆరాధన, హనుమత్ గాయత్రి హోమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా డాక్టర్ పేరుబొట్ల రఘు శ్రీచరణ్ దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## చామంతి పూలతో ప్రత్యేక పూజలు



**కోవూరు,మే10 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలోమహోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారికి చామంతి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ఈ పూజా విశిష్టతను పాల్గొన్న మహిళా భక్తులకు వివరించారు. ఇటువంటి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే అనుకున్న కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతాయని సూచించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘణంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## పూర్వ విద్యార్దుల ఆత్మీయ సమ్మేళనం



**సీతారామపురం మే 10 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాలలో 1996 - 2001 మధ్య చదువుకున్న విద్యార్దుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అయ్యవారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. 2001 వ సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్దులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని గత స్మృతలను గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు.వారికి విద్యాను బోధించిన అప్పటి గురువులను గౌరవంగా సన్మానించి ఆశీర్వాదం అందుకున్నారు.ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు చెన్నరాయుడు,శ్రీనివాసులురెడ్డి,బి.శ్రీనివాసులు, వెంకటేశ్వర్‌రెడ్డి, అల్లా బక్ష, సాయిబాబా ,ఇలియాజ్, విద్యార్దులు పాల్గొన్నారు.

## ప్రసవించే తల్లుల ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం



**కావలి, మే 10 ప్రభాతవార్త :** ప్రసవించే తల్లుల ప్రాణాలను కాపాడేందకు రక్తదానం చేస్తున్న వారు దన్యులని స్తానిక రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్బంగా ఆదివారం టీం సీనియర్స్ ఏపి బాడి బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. జగన్ క్రంచ్ పిటినెస్ సెంటర్, రెడ్‌క్రాస్ రక్త కేంద్రాలలో ఈ శిబిరాలను డాక్టర్ రవికుమార్ ప్రారంభింఆరు. ఈసందర్బంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రసవించే తల్లులకు అధికంగా రక్తం కోల్పోతారని వారికి సకాలంల రక్తం ఎక్కించకపోతే తల్లి, బిడ్డ ప్రాణాలకు ప్రమాదకరమని తెలిపారు. ఈ శిబిరంలో 75మంది టీం సెవియర్స్ 32మంది బాడిబిల్డర్లు రక్తదానంచేశారు. రక్తదాతలకు వైద్యులు చెన్నుప్రపసాద్ సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుబ్బారావు, బుర్ల శ్రీధర్‌రెడ్డి, గాదం శెట్టి వేణుగోపాల్ మదుసూదన్‌రావు, ఏపి బాడిబిల్డర్స్ అసోసియేషన్ కోశాదికారి జగన్, టీం సీనియర్స్ అధ్యక్షులు ఎన్.ప్రణీత్, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ టీ.క్రిష్ణారావు, కావలి రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాష్, వైస్ ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మదుసూదన్‌రావు, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, ఒరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హిమాలయ స్వామీజీ పాదయాత్ర కావలిలో ప్రారంభం



**కావలి, మే 10 ప్రభాతవార్త :** శ్రీ గురుదేవ్ హిమాలయ స్వామిజీ దక్షిణ భారతదేశ పాదయాత్రలో భాగంగా హిమాలయం నుంచి రామేశ్వరం వరకుచేపట్టిన పాద యాత్రలో భాగంగా ఆదివారం కావలి నుంచి ప్రారంభం కావడం జరిగింది. పసుపులేటి సుధాకర్ గెస్ట్‌హౌస్ వద్ద నుంచి కావలి పాతూరు శివాలయంకు శ్రీగురుదేవ్ హిమాలయ స్వామీజి చేరుకోవడం జరిగింది. అక్కడ భక్తులు, ప్రజలు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం స్వామికి పలువురు శాలువులతో సత్కరించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి అరవ రాధాక్రిష్ణ, శివాలయం ప్రధానఅర్చకులు శశిదర్ గురుకుల్, పోలు వెంటకేశ్వర్లు, రాంబాబు, ఒరుగంటి రామక్రిష్ణ సందీప్, రమణయ్య మదుసూదన్‌రావు, బాలాజి, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 15న ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మే 10, ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15న ఉద్యోగుల గ్రీవెన్స్ డే, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలు తమ సమస్యలు, వినతులను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావడానికి ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తుగా ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## సైదాపురం ఎస్సైగా దుర్గా ప్రసాద్ బాధ్యతలు



**సైదాపురం, మే 10, ప్రభాతవార్త** సైదాపురం మండలం నూతన ఎస్సైగా పి.దుర్గా ప్రసాద్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 2024 బ్యాచ్‌కు చెందిన దుర్గాప్రసాద్ సాధారణ బదిలీల్లో భాగంగా సైదాపురం మండలానికి తొలి పోస్టింగ్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను ఘనంగా సత్కరించిన చల్లా



**వింజమూరు మే 10, ప్రభాతవార్త** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్‌ను ఆదివారం వింజమూరులోని టీడీపీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఘనంగా శాలువా కప్పి పూలమా లలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమించే నాయకులకు, కార్యకర్తలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మంచాల శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 39 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- సాయి అపర్ణకు 70 వేలు అందజేత



**కోవూరు, మే10 ప్రభాతవార్త :** 1987లో పదవ తరగతి చదివిన విద్యార్థులు 39 ఏళ్ల తర్వాత ఒక మంచి సామాజిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పేద విద్యార్థి జీవితానికి తమవంతుగా చేతులు కలిపి బాటలు వేశారు. ఇందుకు మూల కారణం సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి, ఉపాధ్యాయుడు



ఎం. మల్లికార్జున రావు చూపిన చొరవతో ఆ బ్యాచ్‌లో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా తమవంతుగా 70 వేలు రూపాయలను యుద్ధప్రాతిపదికన కలెక్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఆ విద్యార్థులంతా సాయి అపర్ణ ఇంటికి వెళ్లి 70 వేల రూపాయలను విద్యార్థినికి అందజేయడమే కాకుండా శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి అపర్ణ తల్లిదండ్రులు ఆశించిన మేర సహకరించకపోయినా అమ్మమ్మ వరుస అయిన అంగన్‌వాడీ టీచర్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఆ విద్యార్థి బంగారు భవితకు బాటలు వేశారన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సాయి అపర్ణలో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత పదును పెట్టేలా చొరవ చూపారన్నారు. గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాల ఏర్పడి కేవలం 3 సంవత్సరాలే అయినా సాయి అపర్ణ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కోవూరు నియోజకవర్గంలో ప్రథమ స్థానం సాధించి ఒక్కసారిగా గుమ్మలదిబ్బ పేరును విద్యాలోకానికే పరిచయం చేశారన్నారు. కోవూరుకు చెందిన సమాచారం గ్రూపులో దేవిరెడ్డి సురేష్‌రెడ్డి ఒక చిన్న మెసేజ్ పెడితే దానికి కూడా ఎంతో మంది స్పందించి సాయి అపర్ణ పై చదువులకు తమవంతుగా సహకారం అందించారన్నారు. రానున్న రోజుల్లో సాయి అపర్ణ మంచి చదువులు చదువుకుని సమాజానికి తమవంతుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సాయి అపర్ణ అమ్మమ్మ మాట్లాడుతూ ఇటువంటి దాతల చొరవతో తమ మనవరాలు విద్యార్థి జీవితానికి బాటలు వేశారని, వారిని జీవితాంతం గుర్తు పెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 1987లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉన్నారు.

## పరిణయం.. పరమానందం..
## నయనానందకరంగా సీతారాముల కల్యాణం



**కోవూరు, మే 10 ప్రభాతవార్త :** కోవూరులోని గుమ్మలదిబ్బ గ్రామ ంలో వెలసి ఉన్న శ్రీ కోదండ రామ స్వామి దేవస్థా నంలో వార్షిక బ్రహ్మోత్సవాల సంద ర్భంగాఆదివారం సీతారా ముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు , రాఘవాచార్యులు, పర్యవేక్షణలో అత్యంత వైభవంగా కొనసాగింది. కోదండరాముడు , సీతమ్మ తల్లి పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెలుగా ఆశీనులైన వేళ ఆ కల్యాణ వేడుకను కనులారా వీక్షించిన భక్తజనం పులకించిపోయారు. ఈ కళ్యాణ వేడుకలో ఒక్కో ఘట్టాన్ని రుత్వికులు ఆసాంతం వివరిస్తూ సీతారాముల శిరస్సుపై జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సుమూహుర్తం వేళ అలంకరించిన ఈ దృశ్యాన్ని చూసి భక్తులు పరవశులయ్యారు. మాంగల్యం తంతునా నేనా.. లోకరక్షణ హేతునా అనే మంత్రం వినిపించగానే సీతమ్మ వారిని కోదండరాముడు మంగళసూత్ర ధారణతో పరిణయమాడిన వేళ భక్తులు రెండు చేతులతో నమస్కరించారు. ఆ ప్రాంగణమంతా సీతారాముల నామస్మరణతో మారుమోగిపోయిందిా సమావేశంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు.

## మంత్రి నారాయణ ఉదారత

బలిజ భవనానికి మరో 25 లక్షల విరాళం , బలిజ భవన్ సేవలు అభినందనీయం
అండగా ఉంటామన్న మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త-వైద్యం :** బాలాజీనగర్‌లోని బలిజ భవన్‌ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాపు సామాజికవర్గ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బలిజ భవన్ నిర్మాణానికి ఇప్పటికే తన సొంత నిధులు 30 లక్షలు వెచ్చించిన మంత్రి, తాజాగా భవన్ నిర్వహణ కోసం ట్రస్ట్ సభ్యులు కోరిన మరో 25 లక్షల రూపాయలను నారాయణ గ్రూప్స్ ద్వారా అందజేస్తానని హామీ ఇచ్చారు. భవన ట్రస్ట్ పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ , ప్రతి నెలా ఐదు కుటుంబాలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని మంత్రి అభినందించారు. సేవా దృక్పథంతో ముందుకు సాగేవారికి తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పెంచలకోనలో ఉన్న కాపు సత్రం సమస్యను కూడా పరిష్కరించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బలిజభవన్ ట్రస్ట్ సభ్యులు డివీఎస్ గిరి, పసుపులేటి రామ్మూర్తి, కొట్టే రామ్మూర్తి, కంటే సాయి, ఐతా మోహన్ రావు హంసా సురేష్, గుణుకుల మల్లయ్య, కాపు నాయకులు పాల్గొన్నారు. అనతరం ఆయన సంతపేట ఉప్పరపాలెం లో జేమ్స్ ఆఫ్ జీసెస్ చర్చి వారి నూతన మందిరాన్ని ప్రారంభించారు. చర్చి అభివృద్ధికి రెండులక్షల రూపాయల సొంతనిధులను ఇస్తానని ప్రకటించారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త-విద్య :** ఆదివారం నగరంలోని స్తానిక కోటమిట్ట షాదిమంజిల్ లో నెల్లూరు లోని మదీనా ట్రస్ట్ నిర్వాహకుడు షేక్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది . నెల్లూరు నగరం తో పాటు సమీప ప్రాంతాల నుంచి కూడా నిరుద్యోగులు జాబ్ మేళా ఇంటర్వ్యూ కు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రముఖ కంపెనీలు జాబ్ మేళాకు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. వందలమంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా ఉద్యోగ అవకాశాలు 5234 మందికి కల్పించారు. కొంతమందికి ఆఫర్ లెటర్లు అక్కడికక్కడే అందించారు. కొంతమందికి నెల్లూరులోనే ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆటోమొబైల్, టైర్ల తయారీ, టెలికమ్యూనికేషన్ కంపెనీలు తమకు అవసరమైన సిబ్బందిని అర్హతలను బట్టి ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా మదీనా ట్రస్ట్ అధినేత ఇంతియాజ్ మాట్లాడుతూ తమ మదీనా వాచ్ హౌస్ 65 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గత 18 సంవత్సరాలుగా తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు. సంస్త ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభా యాత్ర



**కోవూరు, మే 10 ప్రభాతవార్త :** హనుమజ్జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వేడుకలు ఘనంగా సాగు తునా న్నయి. ఈ నేపథ్యంలో హనుమాన్ చాలీసా భక్తబృ ందం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం వీరాంజనేయ స్వామివారిని పల్లకిలో ఉంచి కోవూరు పురవీధుల్లో జై శ్రీరామ్ అంటూ హనుమాన్ శోభాయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వీరాంజనేయ స్వామి దేవస్థానం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర కోవూరు పురవీధుల్లో సత్రం వీధి, లైబ్రరీ సెంటర్, మందబయలు సెంటర్ నుంచి గుడి ప్రాంతానికి చేరుకుంది. ఈ హనుమాన్ శోభా యాత్రలో పాల్గొన్న మహిళా భక్తులను, ఆంజనేయ స్వామి దీక్ష పూనిన స్వాములను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఎన్టీఆర్ గిరిజన కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

- నేరాల నివారణే పోలీసుల లక్ష్యం




**కోవూరు, మే 10 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు సూచనలతో ఆదివారం కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ ఎన్టీఆర్ గిరిజన కాలనీలో కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్‌లో శాంతి భద్రతలతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమాల వలన ఎక్కడైనా గంజాయి ఇతర నిషేదిత పదార్థాలు ఉంటే వాటిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రామస్తులు తమ మైనర్ చిన్నారులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వలన అనేక ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు అక్రమ ఆన్‌లైన్ కార్యక్రమాలకు దూరంగా ఉండడం మేలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే అటువంటి సమాచారాన్ని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిపై నిఘా పెట్టి వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. తమ ఆడబిడ్డలకు కూడా పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం ఎటువంటి పత్రాలు లేకున్న ఉన్న 29 బైక్‌లను, 2 ఆటోలను సీజ్ చేశారు. వీటికి సరైన పత్రాలు ఉంటే వాటిని సంబంధిత యాజమానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాలరావు, ఖదిర్‌బాషా, ఏఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసులు ఉన్నారు.

## హనుమాన్ జయంతి మహోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కావలి, మే 10 ప్రభాతవార్త :** కావలి వెంగళరావులోని ఈనెల 12న నిర్వహించనున్న శ్రీఅభయ ఆంజనేయస్వామి హనుమాన్ జయంతి మహోత్సవ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని ఆలయ కమిటి సభ్యులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ఆలయ కమటీ పలు కార్యక్రమ వివరాలను తెలిపారు. మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజా కార్యక్రమాలు, భజనలు, ప్రత్యేక అలంకరణలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్రమ్‌రెడ్డి అలా శీను, కొండపనాయుడు, మస్తాన్‌రెడ్డి, మోహనయ్య పాల్గొన్నారు.

## పురుషా మృగవాహనంపైన కామాక్షితాయి



**బుచ్చి మే 10 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ లోని శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారు పురుషా మృగవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద పాల్గొని అమ్మవారిని స్వామి వారిని దర్శించుకున్నాయి. పురుషామృగవాహనం గ్రామంలో తిరిగితే గ్రామం పాడిపంటలతో కళకళ లాడుతుందని ప్రజల అపానమ్మకం. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వారణాశి నాగభూషణం శర్మ, ఉమాదేవి వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, కమీటి సభ్యులు పర్యవేక్షించారు. భక్తుల వినోదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమీటి సభ్యులు అన్ని వసతులు కల్పించారు.

## ప్రజల ముంగిటకే పాలన

- నెల్లూరులో మంత్రి నారాయణవ వినూత్న ఒరవడి - రాజకీయాలకు అతీతంగా నగరాభివృద్ధి
- పురమిత్ర యాప్‌తో సమస్యలకు చెక్ - ప్రతి నెల వార్డుల్లోనే మంత్రి సమీక్ష
- వెల్ఫేర్ అసోసియేషన్లతో మంత్రి నారాయణ ముఖాముఖి




**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరాభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ, 45వ డివిజన్ రామ్మూర్తి నగర్‌లో వెల్ఫేర్ ఫెడరేషన్ కమిటీ సభ్యులతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల్లో పౌర సేవలను విప్లవాత్మకంగా మార్చడమే లక్ష్యంగా, నెల్లూరు సిటీలోని 20 అసోసియేషన్లు రూరల్ పరిధిలోని 26 అసోసియేషన్లతో కలిసి మొత్తం 46 వెల్ఫేర్ అసోసియేషన్లను అభివృద్ధిలో భాగస్వాములను చేశారు. రాజకీయాలకు అతీతంగా సేవా దృక్పథంతో పని చేసే ఈ సంఘాలకు పురమిత్ర యాప్ ద్వారా ప్రత్యేక లాగిన్ ఐడీలు కేటాయించి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాల వంటి సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే వెసులుబాటు కల్పించారు. ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రతి నెల స్వయంగా ఈ 20 వార్డుల ప్రతినిధులతో వారి నివాస ప్రాంతాల్లోనే సమావేశమై పురోగతిని సమీక్షిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా కమీషనర్, అడిషనల్ కమీషనర్లతో పాటు వాటర్ వర్క్స్, రోడ్లు, గ్రీన్ కార్పొరేషన్, టాక్స్ విభాగాల అధికారులందరిని నిరంతరం అందుబాటులో ఉంచుతామన్నారు. ముఖ్యంగా పార్కుల నిర్వహణ, మొక్కల పెంపకాన్ని అసోసియేషన్లే స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో ఆదర్శంతమైన సుందరమైన నెల్లూరు నగరాన్ని నిర్మిస్తామన్నారు. అంతకు ముందు ఆయన రామ్మూర్తి నగర్‌లో ఎన్టీఆర్ సుజల మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. స్థానిక మహిళలకు రెండు రూపాయలకే 20 లీటర్ల నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ నాయకులకు సుజన్, యశ్వంత్, డాక్టర్ పోకల రవి, అసోసియేషన్ సభ్యులు

## గౌడ్ భవన్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తా

రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు కార్పోరేషన్, మే 10 ప్రభాతవార్త :** గౌడ్ భవన్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రడెడ్డి పేర్కొన్నారని గౌడసంఘం జిల్లా అధ్యక్షులు తిరకాల శీనయ్యగౌడ్ తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఉదయం 10గంటలకు ఆయనను గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తిరకాల సీనయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి గనంగా సన్మానించి అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వేలాదిగా గౌడ కులస్థులు ఉన్నారని వారందరూ అన్ని రంగాల్లో అభివృద్దిని సాదించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంఒఏమ పథకాలు అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీసి కార్పోరేషన్ సెట్నల్ జిల్లా కేంద్ర పరిశ్రమల శాఖ స్టార్టఆఫ్ ఇండియా స్టాండప్ ఇండియా తదితర సంస్థల ద్వారా లబ్దిపొంది పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. నూతనంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తిరకాల సీనయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల సంతోషాన్ని ప్రకటించారు. అనంతరం తిరకాల సీనయ్యగౌడ్ మాట్లాడుతూ జిల్లాలో వేలాదిగా ఉన్న గౌడ కులస్థులు అనేక సమసనయలతో సతమతమవుతున్నారని ముఖ్యంగా గీత కార్మికులు సరిగా వ్యాపారం లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ప్రాణాలకు సైతం భద్రత కరువైందని నిత్యం ప్రమాదాలు బారిన పడడం కుటుంబాలు చిన్నాబిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. నియోకవర్గంలో మద్యం బెల్టు షాపుల బెడదను తగ్గించాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఎక్సగ్రేసియా ఇన్సూరెన్స్‌లు తక్షణమే వచ్చే విధంగా కృషి చేయాలని పిల్లలకు ఉచిత విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు పరంగా పెన్షన్లు, సంక్షేమ పథకాలను త్వరితగతిన అందే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్‌సంఘం నాయకులు అన్నం దయాకర్‌గౌడ్, బుర్ర వెంకటేశ్వర్లుగౌడ్, దద్దోలు చక్రపాణిగౌడ్, పెంపులూరు భాస్కర్‌గౌడ్, తుళ్లూరు మల్లికార్జున కోసూరి బాలయ్యగౌడ్, ఏపూరి రమేష్‌గౌడ్, ముక్కు రాధాక్రిష్ణగౌడ్, మారుబోయిన శ్రీనివాసులుగౌడ్, యువజన నాయకులు హేమంత్‌గౌడ్, దద్దోలు పవన్‌తేజ్‌గౌడ్, పంది మస్తానయ్యగౌడ్, మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహానాడుకు ట్రాఫిక్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, మే 10 ప్రభాతవార్త:** రాచర్లపాడు ఇఫ్కోకిసాన్ సెజ్‌లో మే 27, 28,29 తేదీల్లో జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈసందర్భంగా మహానాడుకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరానుండడంతో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదివారం దగదర్తి మండలం అల్లూరక్రాస్‌రోడ్డు ప్రాంతాన్ని పోలీస్ అధికారులతో కలసి ప్రత్యేకంగా పరివీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. అల్లూరుక్రాస్ వద్ద వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. మహానాడుకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరూ సురక్షితంగా సౌకర్యవంతంగా గమ్యస్థానానికి చేరుకునేలా పోలీసులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పార్టీ నాయకులు, పార్టీ ప్రతినిదులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి



**కావలి, మే 10 ప్రభాతవార్త :** కావలి ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముం దుండే రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ మరో వినూత్న సేవా కార్యక్రమానికి శ్రీ కారం చుట్టడం అభినం దనీయ మని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 20నుంచి 25వరకు నిర్వహించనున్న హెచ్ఐవి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆదివారం ఆహ్వానం పలకడం జరిగింది. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ, రెడ్‌క్రాస్ సభ్యులు మాట్లాడారు. పట్టణం, రూరల్ మండలం బోగోలు మండాల్ల ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో 8, 9,10 తరగతి చదువుతున్న బాలికలకు ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందించనున్నారు. ఈ వ్యాక్సిన్ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం కుటుంబానికి సమాజానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగానే నివారించేందుకు వ్యాక్సిన్ ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల బాలికలకు ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందించడం అభినందనీమయన్నారు. రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షులు ఆర్డిఎన్ఏ.రమేష్‌రెడ్డి, జిల్టా గవర్నర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆర్‌టిఎస్ డాక్టర్ కె.మాదవరెడ్డి ప్రముఖ వైద్యులు ఆర్టీఎస్ డాక్టర్ కె.ఆనంద్‌కుమార్, ఆర్‌టిఎస్ డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రాజెక్టు ఆడ్వైజర్ డి.రవిప్రకాస్, రెడ్‌క్రాస్ పలువురు సభ్యులు సేవా కాక్యకర్తలు పాల్గొన్నారు.